# ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

**యాదాద్రి జిల్లా కలెక్టర్ హనుమంతరావు**





**ప్రజా దీవెన, భువనగిరి :** రైతులు తెచ్చిన ధాన్యాన్ని తేమ శాతం వచ్చినా వెంటనే కొనుగోలు చేయాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. గురువారం పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో పిఏసిఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పి ఏ సి ఎస్ ధాన్యం కొనుగోలు కేంద్రంలో తేమ శాతం మిషన్ పని చేయకపోవడంతో నిర్వాహకులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ వెంటనే మార్చాలని ఆదేశాలు జారీ చేశారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చిన కుప్పలు ఎన్ని తేమ శాతం వచ్చాయి, ఎన్ని కాంటా వేశారని అడిగి తెలుసుకున్నారు. కంద్రంలో ధాన్యం తూర్పార పడుతున్న రైతుతో మాట్లాడుతూ.. ఎన్ని రోజులు అయింది కేంద్రానికి వచ్చి నిన్న వచ్చిన వర్షానికి ఏమైనా తడిసింధ అని అడిగి తెలుసుకున్నారు. రైతులు ఎవరు ఆందోళన చెందవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు.

ప్రతిరోజు తేమ శాతం చెక్ చేసి ఎప్పటికపుడు ధాన్యం కొనుగోలు చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# భార్యాభర్తలు గల్లంతైన ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి పొన్నం ప్రభాకర్



**ప్రజా దీవెన, సిద్దిపేట :** భార్యాభర్తలు ప్రణయ్, కల్పన గల్లంతైన ప్రదేశాన్ని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గురువారం రాత్రి పరిశీలించారు.

గల్లంతు అయి 24 గంటలు దాటిన ఇంత వరకు దొరకకపోవడంతో రెస్క్యూ ఆపరేషన్ ముమ్మరం చేసేలా చీఫ్ సెక్రెటరీ రామకృష్ణ తో మాట్లాడారు.. జిల్లా కలెక్టర్ , సిపి నిరంతరం అక్కడే ఉండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేయాలని ఆదేశించారు.. ఫైర్ ఫైటర్స్ ,గజ ఈతగాళ్ల తో గాలించిన ప్రయోజనం లేకపోవడంతో ఈరాత్రి sdrf బృందాలు ఘటన స్థలానికి చేరుకున్నాయి.. Ndrf,sdrf బృందాలతో రేపు ఉదయం నుండి సెర్చ్ ఆపరేషన్ ముమ్మరం చేసి గల్లంతు అయిన ఆచూకీ వేదికెల యాక్షన్ ప్లాన్ సిద్ధం చేస్తున్నారు.. గల్లంతు అయిన ప్రణయ్, కల్పనల కుటుంబ సభ్యులు కన్నీటి పర్యంతమవుతుండటంతో మంత్రి పొన్నం ప్రభాకర్ వారిని ఓదార్చారు.. ఆ కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకుంటుందని హామీ ఇచ్చారు.. కుటుంబ సభ్యులకు దైర్యం చెప్పి ఘటన స్థలం నుండి వారి ఇంటికి పంపించారు..

# మాగంటి సునీత గెలుపు కోసం చింతల ప్రచారం





**ప్రజా దీవెన, జూబ్లీహిల్స్ :** జూబ్లీహిల్స్ బై ఎలక్షన్ లో భాగంగా మాగంటి సునీత గోపీనాథ్ ను గెలిపించాలని టిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ప్రచారం నిర్వహించారు. బోరబండ డివిజన్లోని క్లస్టర్ - 2 బూత్ నెంబర్ 333,322 లో స్వరాజ్ నగర్,బంజారా నగర్ లో ఇంటింటి ప్రచారం నిర్వహించిన BRS పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి గారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ గత పది సంవత్సరాల లో కేసీఆర్ గారు చేసిన అభివృద్ధి మరియు సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరాయి కానీ గత రెండు సంవత్సరాల నుండి కాంగ్రెస్ పాలన ప్రజలు చిదరించుకుంటున్నారు కావున రాబోయే ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత గోపీనాథ్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జూబ్లీహిల్స్ స్థానిక BRS బూత్ కమిటీ మెంబర్లు,కార్తీక్, MD జానీమియా, భువనగిరి , జిల్లా నాయకులు కుతాడి సురేష్,పల్లెపాటి రవికుమార్, దండాబోయిన బాలరాజు,గాజుల నవీన్,మోతే మనోహర్,కరుణాకర్ రెడ్డి,కుత్బుల్లాపూర్, MD అల్లవోధిన్, రాజేష్, ఆషామ్,స్థానిక BRS పార్టీ నాయకులు ఉన్నారు,

# బ్రైలీ లిపి లో భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాల్ని ఆవిష్కరించిన గవర్నర్



**ప్రజా దీవెన, పోచంపల్లి :** యాదాద్రి భువనగిరి జిల్లా పోచంపల్లి మండలం పిలాయిపల్లి గ్రామంలో వేద భారతి ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బ్రైలీ లిపి లో రూపొందించిన భగవద్గీత, హనుమాన్ చాలీసా పుస్తకాల్ని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆవిష్కరించారు. గురువారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ హనుమంత రావు, డీసీపీ ఆకాంక్ష యాదవ్, చౌటుప్పల్ రెవిన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి, సంబంధిత అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడుతూ ఆధ్యాత్మిక ప్రపంచం విస్తరించాలంటే ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాల్సిన అవసరం ఉందని చెప్పారు.

# పోలీసుల త్యాగాలకు సరైన గుర్తింపు దక్కడం లేదు

## - భువనగిరి జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :**

విధి నిర్వహణలో బార్డర్ లో తమ ప్రాణాలను కోల్పోయిన, కోల్పోతున్న సైనికులకు ఎంతో గుర్తింపు వస్తుందని, కానీ సమాజంలో ప్రజల రక్షణ కోసం విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన పోలీసుల త్యాగాలకు మాత్రం సరైన గుర్తింపు, గౌరవం దక్కడం లేదని భువనగిరి జోన్ డీసీపీ అక్షాంశ్ యాదవ్ ఆవేదన వ్యక్తం చేశారు. పోలీస్ అమరుల దినోత్సవ కార్యక్రమంలో భాగంగా.. గురువారం యాదగిరిగుట్టలోని లక్కీ ఫంక్షన్ హాల్ లో చేపట్టిన బ్లడ్ డొనేషన్ క్యాంప్ లో యాదగిరిగుట్ట ఏసీపీ శ్రీనివాస్ నాయుడుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని బ్లడ్ డొనేట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశానికి స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుండి విధి నిర్వహణలో సైనికుల కంటే పోలీసులే ఎక్కువగా తమ విలువైన ప్రాణాలను కోల్పోయారన్నారు. విధి నిర్వహణలో ఇప్పటివరకు దేశంలో 38 వేల మంది పోలీసులు అమరులయ్యారని, అయినా అమరులైన జవాన్లకు దక్కిన గౌరవం పోలీస్ అమరులకు దక్కడం లేదన్నారు. ప్రజలకు రక్షణ, భద్రతతో పాటు దేశంలో శాంతిభద్రతలను కాపాడడంలో పోలీసుల కృషి వెలకట్టలేనిదని కొనియాడారు. ప్రభుత్వ ఉద్యోగిగా కాకుండా ప్రజా రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా త్రికరణ శుద్ధితో పని చేసే ఏకైక వ్యక్తి పోలీస్ మాత్రమేనన్నారు.

కుటుంబం, వ్యక్తిగత జీవితం కంటే ఉద్యోగానికే ఫస్ట్ ప్రియారిటీ ఇస్తూ విధులు నిర్వర్తిస్తున్న పోలీసుల కష్టాలకు సమాజంలో సరైన గుర్తింపు లభించకపోవడం ఆవేదన కలిగిస్తుందని పేర్కొన్నారు. పోలీస్ అమరులను స్మరించుకుంటూ ఈ నెల 21 నుండి అనేక రకాల కార్యక్రమాలు నిర్వహించుకుంటూ సమాజంలో పోలీసుల పాత్ర ఎంత విలువైందో ప్రజలకు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఇందులో భాగంగా యాదగిరిగుట్టలో హైదరాబాద్ సుల్తాన్ బజార్ లోని ప్రభుత్వ మెటర్నిటీ హాస్పిటల్ ఆధ్వర్యంలో బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించామని,

ఈ క్యాంప్ ద్వారా దాదాపుగా 200 మంది పౌరులు, పోలీసులు బ్లడ్ డొనేట్ చేశారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఏసీపీ శ్రీనివాస్ నాయుడు, యాదగిరిగుట్ట సీఐ భాస్కర్, రూరల్ సీఐ శంకర్ గౌడ్, ఆలేరు సీఐ యాలాద్రి, ఎస్ఐలు తాకీయుద్దీన్, యాదయ్య, సైదులు, కానిస్టేబుళ్లు, హెూంగార్డులు తదితరులు ఉన్నారు.

# ఏసీబీకి చిక్కిన ఈఈ రామారావు రిమాండ్‌కు తరలింపు

**యాదగిరిగుట్ట ఈఈ కార్యాలయంలో 15 గంటల పాటు ఏసీబీ సోదాలు**

**సోదాల్లో విలువైన రికార్డులు, డాక్యుమెంట్లు స్వాధీనం చేసుకున్న ఏసీబీ**

**బుధవారం రూ.1.90 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి చిక్కిన యాదగిరిగుట్ట ఎలక్ట్రికల్ ఈఈ రామారావు**

**బుధవారం రాత్రి 9 గంటల నుండి గురువారం మధ్యాహ్నం 12 గంటల వరకు సాగిన సోదాలు**



**ప్రజా దీవెన, యాదగిరిగుట్ట :**

యాదగిరిగుట్ట దేవస్థాన ఎలక్ట్రికల్ ఈఈ, ఎండోమెంట్ ఎస్ఈ ఊడెపు రామారావు ఓ కాంట్రాక్టర్ నుండి రూ.1.90 లక్షలు లంచం తీసుకుంటూ ఏసీబీకి రెడ్ హ్యాండెడ్ గా పట్టుబడిన కేసులో.. ఈఈ రామారావును హైదరాబాద్ నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించారు. బుధవారం ఈఈ రామారావును రెడ్ హ్యాండెడ్ గా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. నిందితుడు రామారావును యాదగిరిగుట్ట ఈఈ కార్యాలయానికి తీసుకువచ్చి దాదాపుగా 15 గంటల పాటు సోదాలు నిర్వహించారు. యాదగిరిగుట్టపైన ఉన్న ఈఈ కార్యాలయంలో, ఎల్బీనగర్ లోని ఈఈ రామారావు ఇంట్లో ఏకకాలంలో తనిఖీలు చేశారు. ఎల్బీనగర్ లోని ఈఈ ఇంట్లో రెండు ఏసీబీ బృందాలు, యాదగిరిగుట్ట ఈఈ కార్యాలయంలో మరో ఏసీబీ టీం బుధవారం రాత్రి 9 గంటల నుండి గురువారం మధ్యాహ్నం 12 గంటల పాటు.. దాదాపుగా 15 గంటల పాటు సోదాలు చేపట్టారు. బుధవారం సాయంత్రం హైదరాబాద్ మేడిపల్లిలోని మెడ్ ప్లస్ మెడికల్ హాల్ వద్ద కాంట్రాక్టర్ నుండి ఈఈ రామారావు లంచం తీసుకుంటుండగా పట్టుకున్న ఏసీబీ అధికారులు.. నిందితుడు రామారావును యాదగిరిగుట్టపైన ఉన్న ఈఈ కార్యాలయానికి తీసుకువచ్చి సుదీర్ఘంగా సోదాలు నిర్వహించారు. ఈ సోదాల్లో పలు రికార్డులను తనిఖీ చేసి విలువైన డాక్యుమెంట్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ మేరకు గురువారం కొండపైన బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నల్గొండ రేంజ్ ఏసీబీ డీఎస్పీ జగదీష్ చంద్ర వివరాలు వెల్లడించారు. మధ్యాహ్నం 12 గంటలకు సోదాలు ముగియడంతో.. నిందితుడు రామారావును ఎల్బీనగర్ లోని తన ఇంటికి తరలించారు. అక్కడి నుండి నాంపల్లి ఏసీబీ కోర్టులో హాజరుపర్చి జ్యుడీషియల్ రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. స్వాధీనం చేసుకున్న రికార్డులు, డాక్యుమెంట్ల ఆధారంగా తదుపరి విచారణ కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ సోదాల్లో ఒక డీఎస్పీ, ఇద్దరు ఎస్ఐలు, పలువురు పోలీస్ స్టాఫ్ పాల్గొన్నట్లు పేర్కొన్నారు. ఎవరైనా లంచం డిమాండ్ చేస్తే ఏసీబీ టోల్ ఫ్రీ నంబర్ 1064 కు ఫోన్ చేసి ఫిర్యాదు చేయాలని, కంప్లైంట్ చేసిన వ్యక్తుల పేర్లు గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

# మోత్కులపల్లి వాగులో కొట్టుకపోయిన భార్యాభర్తలు

**పరిశీలించిన జిల్లా కలెక్టర్ కె హైమావతి**



**ప్రజా దీవెన, సిద్దిపేట :** జిల్లా కలెక్టర్ కే. హేమావతి సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలంలో జిల్లా కలెక్టర్ కె హైమావతి పర్యటించి బుధవారం రాత్రి అక్కన్నపేట మండలం మోత్కులపల్లి వాగులో ప్రణయ్, కల్పన దంపతులు ద్విచక్ర వాహనంపై అక్కన్నపేట వైపు వెళుతూ నీటి ఉధృతికి కట్టుకుపోయిన ప్రాంతాన్ని అధికారులతో కలిసి పరిశీలించారు. వారి ద్విచక్ర వాహనం వాగులో కొంత దూరం వెళ్లి చిక్కుకున్న ప్రాంతాన్ని పరిశీలించారు. మృతుల కుటుంబ సభ్యులతో మాట్లాడి ఓదార్చారు. గల్లంతైన వారి బాడీలు మల్లంపల్లి చెరువు వరకు వెళ్లే అవకాశం ఉన్నందున వెంటనే ఎస్డిఆర్ఎఫ్ బృందాలను తెప్పిస్తున్నామని ఈరోజు రాత్రి వరకు ఆ బృందాలు మల్లంపల్లి చెరువుకు చేరుకుని గాలింపు చర్యలు చేపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షించాలని హుస్నాబాద్ ఆర్డీవో రామ్మూర్తికి సూచించారు.

